తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025
పేజీలు : 08



# పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ

- అధికారులు సమన్వయంతో రైతులకు అందించాలి
- యూరియా పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..





**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న యూరియా పంపిణీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లోని యూరియా నిల్వలను వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ను అడిగి తెలుసుకున్నారు క్యూ లైన్ లో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి రైతులకు కలగవద్దని అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు, ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహసీల్దార్ నాగభావాని వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ సిఐ సూర్యప్రకాష్ ఎస్ఐ గిరిదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే సహాయానికి సిద్ధం

- లయన్స్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షురాలు వేమూరి లక్ష్మి...




**బాసర,సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అడగకుండానే సహాయానికి సిద్ధమని స్పష్టం చేశారు రాష్ట్ర లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు వేమూరి లక్ష్మి..ఇటీవలే భారీ వర్షానికి బాసర మండలంలోని పలు గ్రామాలు వరదలతో విలవిలలాడిన సందర్భంగా భైంసా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాసర మండలంలోని టాక్లీ, బిదిరెల్లి, దూడపుర్, లబ్ది గ్రామాలలోని వరద బాధితులకు గురువారం టాక్లి గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో సుమారు 1000 రూపాయల నిత్యవసర వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వేమూరి లక్ష్మి టాక్లి గ్రామం లో ప్రజల నిత్యవసర వస్తువులను పేదవారికి అందజేశారూ. భైంసా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సాక్షి ఆసుపత్రి యాజమాన్యం బోస్లే నందకిషోర్ మాట్లాడుతూ ఇకనుంచి ఈ గ్రామాలలోని ప్రజలకు లైన్స్ క్లబ్ ద్వారా ఎలాంటి సహాయానికి మేము ముందుంటామని అలాగే గ్రామంలోని సమస్యలను మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరించే విధంగా చేస్తామని హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భైంసా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ రావు పటేల్, సెక్రటరీ కదం అభయ్ రాజ్, జిల్లా సెక్రెటరీ ద్వారక అగర్వాల్, వి శివాజీ లను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరావు పటేల్ చైర్మన్, ప్రకాష్ పటేల్, పిరాజ్ పటేల్, యోగేష్ పటేల్, దొడాపూర్ దీపక్ గణేష్ పటేల్, జై వంత్ రావు, శంకర్ పటేల్, కాశీనాథ్ పటేల్ ఉన్నారు.

# మన్నూరులో కార్డెన్ అండ్ సర్చ్

- 100మంది పోలీసులతో గ్రామంలో తనిఖీలు
- రెండు బెల్టు షాపులపై దాడులు
- పది లీటర్ల కల్లు స్వాధీనం
- అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్ట వ్యతిరేకం
- ఎఎస్పీ కాజల్ సింగ్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ చట్ట వ్యతిరేకం అని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ అన్నారు. జిల్లాలోని గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామంలో గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ నేతృత్వంలో వంద మంది పోలీసులతో గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ లను నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు పెద్ద ఎత్తున పోలీసులు చేరుకుని తనిఖీలు గావించారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 23 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోలు, ఒక మ్యాక్స్ ను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామంలో గంజాయి పై తనిఖీ, గంజాయి వల్ల కలుగు అనార్ధన వల్ల అవగాహన. అదేవిధంగా తనిఖీలలో 2 బెల్టు షాపు నందు 10 లీటర్ల కల్లు పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. అనంతరం ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించకూడదని, అటువంటివి చట్టరీత్యా నేరమన్నారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటకు కృషి చేయాలని వివరించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, దానివల్ల ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో నాటుసారా గంజాయి గుడుంబా లాంటివి లేకుండా అరికట్టాలని, అలాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు

తప్పవని గ్రామంలో అటువంటివి కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనవసరంగా రాత్రి సమయాలలో తిరగరాదని, ఈవిటీజింగ్ మరియు మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యూరియా అందించడంలో పాలకుల వైఫల్యం



**ఖానాపురం, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసిన యూరియాను సకాలంలో అందించకుండా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవరిస్తోందని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు విమర్శించారు. గురువారం మండలంలోని అశోక్ నగర్ లో యూరియా కొరతపై రైతులందరూ కలసి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనను ఎండ కట్టారు. మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని స్థానిక ఎమ్మెల్యేకు రైతుల గోస కనబడడం లేదా అని అన్నారు. యూరియా పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులను కావాలని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని వారు విమర్శించారు. రెండు రోజుల్లో యూరియా కొరతను తీర్చకపోతే ఖానాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రోడ్ల మీదనే వంటావార్పులు జరుగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ రైతులందరికీ అండగా ఉంటామని మాకు పదవి ఉన్నా పదవి లేకపోయినా అధికారం ఉన్న లేకపోయినా రైతుల క్షేమం కొరకు సంక్షేమం కొరకు బి ఆర్ఎస్ పార్టీ ముందుంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ రామసహాయం ఉపేందర్ రెడ్డి అశోక్ నగర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరి యూత్ అధ్యక్షుడు నోముల నరేష్, సీనియర్ నాయకులు మోహన్, ముద్దంగుల యకాంతం, జెట్టి వెంకన్న, కూస,లింగమూర్తి, కూస స్వామి , బసనబోయిన యాకయ్య బండోజూ లాలు బండి రవి రేపాక సురేష్ మహిళలు రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని నిరసనలు తెలిపారు.

# కర్ణాటక శాసన మండలిలో ఎన్ఆర్ఐ ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ నూతన ప్రమాణ స్వీకారం

**హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి**




**పాలకుర్తి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** కర్ణాటక మాజీ మంత్రివర్యులు లేట్ బేగనే రామయ్య కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కర్ణాటక శాసన మండలిలో కొత్త సభ్యురాలిగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీ,పీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ కార్యక్రమం గురువారం ఉదయం విధాన సౌధలోని బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగింది. ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కర్ణాటక శాసన మండలిలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం కాంగ్రెస్ పార్టీకి బలాన్నిచ్చే దిశగా, అలాగే ఎన్ఆర్ఐలతో రాష్ట్రానికి ఉన్న అనుబంధాన్ని మరింతగా బలపరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.ప్రమాణ స్వీకార వేడుకకు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరతి కృష్ణకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్‌లో ప్రజాసేవలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# సింగరేణిలో ప్రాంతీయ స్థాయిలో క్రీడా పోటీలు

- ప్రారంభించిన ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రాంతీయ స్థాయి క్రీడ పోటీలు వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలలో భాగంగా భూపాలపల్లి ఏరియా , రామగుండం -3 ఏరియాల వారి మధ్య బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ సింగరేణి కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయి. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయి. నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా మైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగాల్లో గణనీయంగా మహిళా ఆఫీసర్లు నియమితులయ్యారు. వీరు పురుషులతో సమానంగా భూగర్భ గనుల్లో పనులు నిర్వహిస్తున్నారు. సింగరేణిలో మహిళా రెస్క్యూ టీమ్స్ కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ అవకాశాలతో మహిళలు సింగరేణి లో అన్ని రంగాల్లో, ముఖ్యంగా క్రీడలలో, స్ఫూర్తిగా ముందుకు రావాలని సూచించారు. మహిళల పాత్రను మరింత ప్రోత్సహిస్తూ, మహిళా ఉద్యోగులు క్రీడల్లో విజయం సాధించాలని చెప్పారు.

త్వరలో జరిగే కోల్ ఇండియా క్రీడా పోటీలలో సింగరేణి ని ముందు వరుసలో నిలబెట్టాలని, ఆత్మవిశ్వాసంతో పతకాలను గెలుచుకు రావాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్ ,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, అర్జీ-3 స్పోర్ట్స్ ఆర్డినేటర్, అంజయ్య, న్యాయ నిర్ణేతగా జిమ్ సమ్మయ్య, సీఎం ఓ ఐ ఏ ప్రతినిధి నజీర్, ఏఐటీయూసీ ప్రతినిధి ఆసిఫ్ పాషా, ఐఎన్టియుసి ప్రతినిధి హుస్సేన్, శ్రీనివాసరెడ్డి, ఆఫీసుద్దీన్, బానోతు రమేష్, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి ఖోఖో టీంకు క్రీడా దుస్తులు వితరణ చేసిన ఉపాధ్యాయుడు శశిధర్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో జట్టుకు చెందిన 12 మంది విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయుడు శశిధర్ స్వయంగా రూ.6 వేల విలువైన క్రీడా దుస్తులను వితరణ చేశారు.క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే ప్రయత్నంలో శశిధర్ చేసిన సేవను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న క్రీడా దుస్తులను స్వీకరించి విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శశిధర్ చేసిన స్ఫూర్తిదాయక సేవను ప్రశంసించారు. క్రీడా పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని, చదువులోనే కాకుండా పాఠ్యేతర కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్, క్రీడా సామాగ్రి, క్రీడా దుస్తులు, ఫర్నిచర్, ఇతర స్టేషనరీ తమ సొంత ఖర్చులతో అందిస్తున్నారని వారందరి సేవాతత్పరతను విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. సునీత, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, జి. సుందర్, వర్ధెల్లి సతీష్ కుమార్, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

# మరిపెడలో విజయవంతమైన ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్

– కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు

**మరిపెడ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** మరిపెడ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో నరసింహుల పేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయు లకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాలలు సందర్శించిన సమయంలో పరిశీలించిన అంశాలపై మాట్లాడి, నిర్మాణాత్మక పరీక్షల రివ్యూ చేయడం జరిగింది. ఉపాధ్యాయులందరూ గుణాత్మకమైన విద్యను అందజేయాలని విద్యార్థినీ విద్యార్థులను ఆంగ్లంలో నిష్ణాతులుగా తయారు చేయాలని అన్నారు. తదుపరి ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ బయగాని టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, లైబ్రరీ, లాంగ్వేజ్ ల్యాబ్ కాన్స్టిట్యూషన్, ఇంగ్లీష్ క్లబ్, లెర్నింగ్ అవుట్ కమ్స్ అను అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ మరియు ఎల్టా బృందం మరిపెడ మండల ఉత్తమ ఉపాధ్యాయులైన చిన్నగూడూరు ఆంగ్ల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి మరియు వీరారం ఆంగ్ల ఉపాధ్యాయులు మల్రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రమేష్ నరసింహులపేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిపిఓలుగా ప్రజలకు మంచి సేవలు అందించాలి

- జిపిఓలుగా నియామకమైన వారిని సన్మానించిన ఆర్డిఓ వెంకన్న

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** జిపిఓ లుగా నియామకమైన వారు ఆయా గ్రామాల్లో ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆర్డిఓ డిఎస్ వెంకన్న అన్నారు. జిపిఓలుగా నియామకాలు పొంది బదిలీ పై వెళ్తున్న కార్యాల య సిబ్బంది నసీరుద్దీన్, నర్సింహ, వంశి క్రిష్ణ, శ్రీనివాస్,జి దాసు, వినోదలను గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఘనపూర్ స్టేషన్ నందు రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న మెమొంటోలు ఇచ్చి శాలువాలతో ఘనంగాసన్మానిం చారు. ఈసందర్భంగా ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ నూతన భాద్యతలు చేపట్టిన మీరు గ్రామాల్లో రెవెన్యూసేవలను విస్తృతపరిచి గ్రామ ప్రజల కు మంచి సేవలు అందించి రెవెన్యూ వ్యవస్థ ఔన్నత్యా న్ని కాపాడి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఈసందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలన అధికారి (డిఏఓ) డి శంకరయ్య, డిప్యూటి స్టాటిస్టికల్ అధికారి శ్రీనివాస రెడ్డి, నాయబ్ తహశీల్దార్లు వేణుకు మార్,సునంద,సీనియర్ సహాయకులు డి ఉపేందర్, శ్రీనివాస్, సుష్మ, జూనియర్ సహా యకులు వినోద, వినయ్, శ్రీనివాస్, సునీల్, సంతోష్,టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి వెంకటేశ్వర్లు, కార్యాలయ సబార్డి నేటర్లు సారయ్య, అభిరామ్ పాల్గొన్నారు.



# అడవిని సంరక్షించడం మనందరి బాధ్యత

ఎఫ్‌డిఓ చంద్రశేఖర రావు



**గూడూరు,సెప్టెంబర్ 11(జనంసాక్షి):** అడవిని సంరక్షించడం మనందరి బాధ్యతని ఎఫ్‌డిఓ చంద్రశేఖర రావు అన్నారు.అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం గూడూరు మండల కేంద్రంలోని అడవి కార్యాలయంలో ఏ సి ఎఫ్,ఎఫ్ డి ఓ చంద్రశేఖర రావు ఎఫ్ఆర్ఓ బి.సురేష్ లు అటవీ సంరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ సంరక్షణ అమరవీరుల దినోత్సవం అడవి సంరక్షణకోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 11న, అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారని,తెలంగాణలో అటవీ సంర క్షణ కోసం సుమారు 60 మంది అటవీ అధికారులు ప్రాణాలర్పిం చారని,అడవిని రక్షించడం మనందరి బాధ్యతని,మనందరం కూడా అడవిని కాపాడుకోవడం వలన క్లౌడ్ బరెస్టింగ్ లాంటి అనర్ధాల నుండి రక్షించబడతామని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్11(జనంసాక్షి):** పేదరికంతో బాధడుతున్న కుటుంబాలకు మీసాల సతీష్ కుమార్- ఆశ్లేష దంపతులు గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా పేదరికంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ దంపతులను మూగ జీవాల స్వచ్ఛంధ సేవా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పేదరికంతో బాధపడుతూ ఉన్న కుటుంబాలకు ప్రతి నెల సహాయ సహకారాలు చేస్తున్న కళ్యాణ్ కుమార్, సత్య వెంకట్, సంతోష్ రెడ్డి, నిమ్మల హర్ష రెడ్డి, రోహిత్ రెడ్డి లకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు రావు, రామిడి కుమార్, కోల శ్రీనివాస్, సమ్మయ్య, రాజయ్య, లింగయ్య, మహేందర్, నరేష్, రాంచందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అటవీ అమరుల దినోత్సవం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని అటవీ రేంజ్ కార్యాలయంలో గురువారం జాతీయ అటవీ అమరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అటవీ అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అటవీ అమరుల ఆత్మశాంతికై రెండు నిముషాలు మౌనం పాటించారు. అటవీ రక్షణకు ప్రాణాలు త్యాగం చేసిన అమరుల స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి రేంజ్ ఆఫీసర్ పూర్ణచందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గౌరీశంకర్, బీట్ ఆఫీసర్లు శంకర్ రావు, యుగేందర్, కుమారస్వామి, గోపికృష్ణ, భాస్కర్, సీహెచ్ శ్రీధర్, ఈ శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ వాస్తవ్యులు మేడ భిక్షపతి(58) హెడ్ కానిస్టేబుల్ మృతి చెందడంతో నీరుకుళ్ళ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీస్ డిపార్ట్మెంట్లో గత 28 సంవత్సరాల నుండి ఎలాంటి మచ్చ లేకుండా పలు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ పలు కీలక రాజకీయ నాయకులకు అంగరక్షకుడిగా విధులు నిర్వహించి తనదైన ముద్ర వేసుకున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్లోనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో తనదైన ముద్ర వేసుకున్నారు. వృత్తిలో పై అధికారు లకు అనుసంధానంగా ఉంటూ అధికారుల అభినందనలు పొందారు. ఇతని మరణంతో మూడు గ్రామాల్లో ప్రజలు శోకసముద్రంలో మునిగితేలారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. భిక్షపతి మృతితో తన స్నేహితులు బంధుమిత్రులు పోలీస్ అధికారులు రాజకీయ నాయకులు నీరు కుళ్ళ, పెంచికలపేట, కేశవాపూర్ గ్రామ ప్రజలు అందరు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# పేదింటికి బియ్యం పంపిణీ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని మారెమ్మ వాడలోని జంబి చీకటి కుటుంబాన్ని గురువారం నెన్నెల తాజామాజీ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్ పరామర్శించారు. జంబి చీకటి అనే నిరుపేద గిరిజన కూలి ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందగా ఆయన కర్మకాండల కోసం 50 కేజీల బియ్యం అందించి ఆదుకున్నారు. కుటుంబ పెద్ద అకాల మరణం బాధాకరం అని, వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంపెల రమేష్, చొక్కాల నాగేష్, ఈగం లక్ష్మి, మోహిద్ ఖాన్, జంబి పోశం, భాగాల సునీత పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 11, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద గురువారం దాతల కోరిక మేరకు జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 359వ సారి దాతల కోరిక మేరకు పుట్నాల మల్లయ్య - అమ్మక్క జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బన్నె చందు భాగ్యలక్ష్మి, మనుమరాళ్లు అక్షయ, లక్ష్మి ప్రసన్న, అన్విత, మనుమడు అవినాష్ సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు దోలి సుకుమార్, నిచ్చకోలా గురుస్వామి, వాలంటీర్ ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులపక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో పనులు చేయడం లేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచకుండా వారిని కష్టాలపాలు చేస్తున్నదన్నారు.వ్యవసాయం చేయాల్సిన అన్నదాతలు రాత్రి, పగలు తేడా లేకుండా సొసైటీల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ఈ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లైనా లేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు యూరియా అందుబాటులోకి వచ్చేదాక ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. యూరియా ఏదని అడిగిన అన్నదాతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతులను కించపరిచేలా మాట్లాడుతున్నారని,యూరియా కొరత లేదని సమస్యను పక్కదోవ పట్టించడం ముఖ్యమంత్రి అసమర్ధతకు నిదర్శనమన్నారు. యూరియా కోసం గోస పడుతున్న రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పకుండాతా కుతుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేలా గోబెల్స్ ప్రచారం చేస్తున్నదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అబద్దాలు చెబుతూనే అదే ప్రాజెక్ట్ నుంచి నీళ్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఘోష్ కమిషన్‌తో కాంగ్రెస్ పార్టీ రిపోర్ట్ తయారు చేయించి, దాని ఆధారంగా కేసీఆర్‌పై సీబీఐ విచారణ చేయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోమంజూరై, శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ శంకుస్థాపన చేసే పనిలో ఉన్నారు తప్ప కొత్తగా చేసిందేమిలేదని,అర్ధరాత్రి రైతులు సొసైటీలకాడ ఇంత గోస పడుతుంటే ఎమ్మెల్యే ఎక్కడ పోయారని ప్రశ్నించారు.యూరియా అడిగినవారిపై కేసులు పెట్టడం సరికాదని చేతనైతే రైతులకు యూరియా ఇప్పించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### అజయ్ సారధి రెడ్డి పిలుపు



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక రావి నారాయణరెడ్డి (సిగ్నల్) కాలనీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఈరోజు ప్రారంభించి, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు రావి నారాయణ రెడ్డికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారదిరెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నాడు జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం లో అమరులైన యోధులకు జోహార్లు అర్పించారు. నాటి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం కమ్యూనిస్టుల పోరాటంతో 4,500 మంది ఆత్మ బలిదానాలు ఇచ్చి, నిజాం నవాబ్ మెడలు వంచి తెలంగాణకు విముక్తి కలిగించినటువంటి చరిత్ర సిపిఐ పార్టీ అని అన్నారు. ఈ చరిత్రను వక్రీకరించడానికి వివిధ పార్టీలు వివిధ నాయకులు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మాగ్దుమ్ మయినుద్దీన్, చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య, ఇంకా అనేకమంది పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసినటువంటి చరిత్ర సీపీఐ పార్టీది అన్నారు. అందుకని సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన ,ఊరు, వాడ, పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అర్బన్ సహాయకార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి, మాజీ కౌన్సిలర్ ఎండి ఫాతిమా, నాంచారి దాసు, ఎండి షంషీర్ అల్లివేణు, మైస శ్రీనివాస్, లాలు, సాయి, వెంకటమ్మ, దిడ్డి సావిత్రి, టీ.కొమురయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బండ్ వద్ద రైలింగ్ ఏర్పాటు చేయండి

- ములుగు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన
- బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, జాటోత్ గణేష్

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ములుగు జిల్లా కేంద్రంలోని బతుకమ్మ బండ్ చుట్టూ రైలింగ్ ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్ మరియు జిల్లా యూత్ నాయకులు జాటోతు గణేష్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు బతుకమ్మ పండుగ జరుగుతున్న క్రమంలో బతుకమ్మ వద్ద ఉన్న మెట్లపై నీరు చేరుకోవడం వల్ల మహిళలు బతుకమ్మ వేసే క్రమంలో మళ్లీ పైకి ఎక్కే క్రమంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని దయచేసి వాటిని దృష్టిలో ఉంచుకొని మహిళా సోదరీమణులకు మరియు మున్సిపల్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే రైలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని సంపత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ త్వరలోనే బతుకమ్మ బండ్ వద్ద రైలింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



# అనారోగ్యంతో మాజీ జెడ్పిటిసి మృతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** పరకాల మాజీ జడ్పిటిసి సిలువేరు మొగిలి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మొగిలి స్వగ్రామమైన వెంకటాపూర్ గ్రామంలో పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే మొగిలి అకాల మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.అనంతరం పరకాల పట్టణంలో వివిధ కారణాలతో మృతిచెందిన పుల్ల సారయ్య, దగ్గు గోపమ్మ పార్థివదేహాలను సందర్శించి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి . ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ఓదారుస్తూ వారి మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ అమలు చేస్తున్న మాట్లాడని యూనియన్లు

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య

**భూపాలపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బాతాల రాజన్న భవన్ లో కార్మిక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . కార్మికులను భయాందోళనకు గురి చేస్తున్న నల్ల చట్టాలకు ఆజ్యం పోస్తున్న గుర్తింపు ప్రాతినిత్య కార్మిక సంఘాలు. సింగరేణిలో కోడ్ ఆఫ్ డిస్ప్లేన్ అమలు చేస్తూ కార్మికులు కార్మిక సంఘాలు మాట్లాడకుండా హక్కుల గురించి ప్రశ్నించకుండా మాట్లాడే స్వేచ్ఛను కాల రాస్తున్న కార్మికులకు వాక్ స్వాతంత్రం లేకుండా చేసే కుట్రను కార్మిక వర్గం కార్మిక సంఘాలు ఒక తాటిపై నడిచి తిప్పి కొట్టాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్మికులకు కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఒకటిగా నిలబడి కార్మికుల శ్రమపై ఆధారపడిన యాజమాన్యం కార్మికుల వాక్కు స్వాతంత్రాన్ని విస్మరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వంత పాడుతున్న సింగరేణి యాజమాన్యం . కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని గత కొన్ని సంవత్సరాల కాలం నుండి ఉద్యమిస్తున్న కార్మిక సంఘాలను కార్మికుల నుండి దూరం చేయుటకు సింగరేణి యాజమాన్యం కోడ్ ఆఫ్ డిస్ప్లే న్ పేరుతో కార్మిక సంఘం




నాయకులు బ్యాలెట్ తో కార్మిక వర్గం దగ్గరికి తమ అభిప్రాయాలను తెలుపాలని వచ్చిన కార్మిక సంఘం నాయకులను గేటు దాటవద్దని హుకుం జారీ చేయడాని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఖండిస్తూ ఉంది. బే షరతుగా కార్మికులకు సొంత ఇంటి పథకం కింద పట్టణంలో నివాస స్థలం కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాల్సిన ఉంది అన్నారు. ఈ సమావేశంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్ , కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్ , జయశంకర్ సాజిత్ ,సలీం నరసింహారెడ్డి , యుగంధర్ , సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నివేదిక సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి - మేడారం,సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** మేడారం జాతర కు సంబంధించిన పనులు భక్తులు సంతృప్తిగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయుటకు, అన్ని శాఖల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యూ ఎస్, రెవిన్యూ, ఫారెస్ట్, పోలీస్, విద్యుత్, శాఖల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు, పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభించెట్లు చర్యలు



తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన మహా మేడారం జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలం లో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. మేడారం సంబంధ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు మేడారం లో క్షేత్ర స్థాయిలో ఉండాలని, పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారం లోనే ఉండి, పనులు చేపట్టాలని, ఈఈలు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం క్షేత్ర సందర్శన చేసి, పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. మేడారం జాతరకు సుమారు కోటి యాభై లక్షల పైగా భక్తులు రానున్నట్లు అంచనా ఉన్నట్లు, వన దేవతల పండుగ, వనంలో పండుగ, చుట్టూతా వనం, ప్రక్కనే వన్య ప్రాణులు కాబట్టి, వనాన్ని, వనంలోని ప్రాణులను కాపాడుకొనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, ఈఓ వీరస్వామి, జిల్లా అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, పాల్గొన్నారు.

# సమస్యలుంటే సహాయానికి సిద్ధం

- బాసర లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బోస్లే నందకిషోర్ ( సాక్షి మేటర్నిటీ హాస్పిటల్ చైర్మన్)

**ముథోల్, సెప్టెంబర్ 11(జనంసాక్షి)** అడగనిది అమ్మయిన బువ్వ పెట్టదు అన్న సూక్తి ఎంతవరకు నిజమో తెలియదు కానీ, అడగకుండానే సహాయానికి సిద్ధమని స్పష్టం చేశారు బాసర లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోస్లే నందకిషోర్. ఇటీవలే భారీ వర్షానికి బాసర మండలంలోని పలు గ్రామాలు వరదలతో విలవిలలాడిన సందర్భంగా బాసర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాసర మండలంలోని టాక్లీ, బిదిరెల్లి, దూడపుర్, లాబ్ది గ్రామాలలోని వరద బాధితులకు గురువారం టాక్లి గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో సుమారు 1000 రూపాయల నిత్యవసర వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు గ్రామస్తులకు బాసర లయన్ క్లబ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు సహాయం చేయాలన్న సదుద్దేశంతో టాక్లి గ్రామ పేద ప్రజలకు నిత్యవసర వస్తువులను అందజేశారూ. మానవసేవయే మాధవసేవ అన్న మంచి భావనతో బాసర లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన దాదాపు వందల మంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే కామారెడ్డి మెదక్ జిల్లాలోని ప్రజలకు ఇదే రకంగా సహాయం పడ్డామని వెల్లడించారు. ఇకనుంచి ఈ గ్రామాలలో ఎలాంటి సహాయం చేయడానికి అయినా లైన్స్ క్లబ్ ముందుంటుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర లైన్స్ క్లబ్ మాజి గవర్నర్ వేమూరి లక్ష్మి మాట్లాడుతూ ఇకనుంచి ఎక్కడైనా గ్రామాలలోని ప్రజలకు లైన్స్ క్లబ్ ద్వారా




ఎలాంటి సహాయానికి మేము ముందుంటామని అలాగే గ్రామంలోని సమస్యలను మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరించే విధంగా చేస్తామని హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాసర లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ భోస్లే నంద కిషోర్ గారికి మరియూ ఆదేవిదంగా భైంసా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ రావు పటేల్,బాసర లయన్స్ క్లబ్ సెక్రటరీ కదం అభయ్ పటేల్, జిల్లా సెక్రెటరీ ద్వారక అగర్వాల్, వి శివాజీ లను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరావు పటేల్ చైర్మన్, ప్రకాష్ పటేల్, పిరాజ్ పటేల్, యోగేష్ పటేల్, దొడాపూర్ దీపక్ గణేష్ పటేల్, జై వంత్ రావు, శంకర్ పటేల్, కాశీనాథ్ పటేల్, గ్రామస్తులు ఉన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలి



**నెరడిగొండ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హరి చరణ్ సింగ్ మహరాజ్ లు అన్నారు. గురువారం రోజున మథుర లబాన సమాజ కమిటీని సన్మానించిన హరిచరణ్ సింగ్ మహారాజ్,దర్యావ్ సింగ్ మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్ లు ఋషి పంచమి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మథుర లబాన సమాజ కమిటీని సమాజ గురువులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ శ్రేయ స్సు కోసం కృషి చేయాలని,సమాజ పునర్నిర్మాణం కోసం పాటుప డాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూతాయి గ్రామ నాయక్ పడవాల్ సంతో ష్ నాయక్ జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్ సింగ్ మాజీ అధ్యక్షుడు చౌహాన్ కైలాష్ సింగ్ ఉపాధ్యక్షులు పడవాల్ సర్దార్ సింగ్ పడవాల్ ఫత్తు సింగ్ ప్రధాన కార్యదర్శి అజడే కేవల్ సింగ్ కార్యదర్శి పడవాల్ నానక్ సింగ్ పడవాల్ హుషార్ సింగ్ కోశాధికారి బామన్ సాత్ల్య ఎగ్జిక్యూటివ్ సభ్యు లు సాబ్లే సంతోష్ సింగ్ సలహాదారులు చోపాడే సూరజ్ సార్ సకర్వాల్ గులాబ్ సింగ్ నిస్తే దిగంబర్ టాక్డే రమేష్ సమాజ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి కావాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**భీమదేవరపల్లి (ఎల్కతుర్తి) సెప్టెంబర్(జనంసాక్షి) :** ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులలో భాగంగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులు, ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంక్షన్ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైట్ల ఏర్పాటు,తదితర అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూ దన్, స్థానిక తహసిల్దార్ ఏవిఎన్వి ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి : డిఇఓ బోజన్న

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్11,(జనంసాక్షి):** కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న అన్నారు. గురువారం నిర్మల్ అర్బన్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సముదాయ సమావేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని పాఠశాలలలో అకాడమిక్ క్యాలెండర్ అమలుపరచాలని, దాని ప్రకారం విద్యార్థులకు వ్యాయామ విద్యను ప్రత్యేక పీరియడ్ ద్వారా కేటాయించి అందించాలని, అన్ని పాఠశాలలో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను కలిసి వారికి ఇప్పటినుంచే పరీక్షలకు సిద్ధం కావాలని, సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నర్సయ్య. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు లు మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫతేపురంలో బాల మైసమ్మ తల్లికి రైతుల పండుగ



**తొర్రూరు,సెప్టెంబర్ 11(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం ఫతేపురం గ్రామంలో వానకాల పంట పనులు ముగిసిన సందర్భంగా రైతులు సంప్రదాయ పద్ధతిలో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. గ్రామంలోని బాల మైసమ్మ తల్లికి సమిష్టిగా ఏకపోతు బలి ఇచ్చి, పంటలు బాగుపడాలని, భవిష్యత్తులోనూ వ్యవసాయ పనులు సాఫీగా సాగాలని ప్రార్థనలు చేశారు.డాక్టర్ యూనియన్ రైతులు, ట్రాక్టర్ యజమానులు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐచర్ ట్రాక్టర్ కంపెనీ డీలర్ సహకారం అందించడం విశేషం. రైతులు సమిష్టిగా పండగ వాతావరణాన్ని సృష్టించుకోవడంతో పాటు, సాంప్రదాయ ఆచారాలు, ఆనందోత్సాహాలు కలసి చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంలో ఐచర్ ట్రాక్టర్ మార్కెటింగ్ మేనేజర్ నిఖిల్, డీలర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, యాకేష్, మహేందర్, రాజేష్, సాయి, మధుసూధనరెడ్డి, రామ్మోహన్, సంతోషతో పాటు గ్రామంలోని అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న "చిదురాల శ్రీనివాస్"



**పాలకుర్తి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** జనగామ జిల్లా,పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిదురాల శ్రీనివాస్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ప్రస్తుతం హెడ్ మాస్టర్ గా ఉత్తమ సేవలు అందించినందుకు అతనికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు లభించింది, అదేవిధంగా మండలంలోని బొమ్మెర జెడ్ పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తున్న కూరెళ్ల మల్లారెడ్డి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది,ఈ మేరకు ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ రిజ్వా న్ భాషాషేక్, టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డా. రాజారమేష్



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన బెజ్జాల మధునయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజారమేష్ పరామర్శించారు. మధునయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మధునయ్య కుటుంబానికి అండదండలుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, వార్డు ఇంచార్జ్ పైతర్ ఓదెలు, మణి, లక్ష్మీకాంత్, శ్రీకాంత్, మహిళా నాయకురాలు స్వరూప ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సారంగాపూర్,ఆగస్టు11(జనంసాక్షి):** సారంగాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు అతని 65 సవత్సరాలు బిక్షకుడు అనారోగ్యంతో చనిపోయాడనీ అతని పేరు, వివరా లు ఏమి తెలియదు.. కావున ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తు పట్టినట్లయితే సారంగాపూర్ ఎస్సై 8712659516 నంబర్ కి తెలపాలని అన్నారు.

# పకడ్బందీగా చర్యలు ప్రతి ఒక రైతుకు యూరియా

**పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి,**



**మరిపెడ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** గురువారం మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, ఏవో వీరాసింగ్, తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి ఒక రైతుకు యూరియా అందించడం జరుగుతుందని మరిపెడ క్లస్టర్ కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, గురువారం అబ్బాయి పాలెం, తాళ్ల ఊకళ్ళు, ఇంకం పహాడ్, ఎల్లంపేట, ఉల్లేపల్లి, తదితర గ్రామాల సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వము నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, రైతుల వివరాల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు సహకార శాఖ అధికారులు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక రైతుకు యూరియా అందేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు, రోజువారి వచ్చే యూరియా వివరాలు సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్తితులు లేకుండా చర్యలు తీసుకున్నాం జరుగుతుందని, కేంద్రాలలో త్రాగునీరు టెంటు చైర్స్ సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు, యూరియా తీసుకుంటున్న రైతు యొక్క అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, పాల్గొన్నారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ,సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్షమని ఎమ్మెల్యే అన్నారు.మండలంలోని పలు గ్రామాలకుసిసి రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి (బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపు రం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకు స్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతా యని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేప ట్టేం దుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌక ర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

## పరకాల కాంగ్రెస్‌లో వర్గపోరు లేదు

**- ఓర్వలేకనే అసత్య ప్రచారం**



**పరకాల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ పోరు లేదని ఆ పార్టీకి చెందిన నాయకులు తెలిపారు. గురువారం పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. కొందరు కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చూసి ఓర్వలేక పార్టీలో గ్రూపు తగాదాలు ఉన్నాయని ప్రచారం చేయడం పద్ధతి కాదన్నారు. పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ స్థానిక ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెనకాలే ఉంటూ ఆయన చేసే అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్న ట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త కలయికతో అందరం కలిసి సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పరకాల పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలను, గ్రామాలను అభివృద్ధి చేస్తున్న రేవూరి ప్రకాష్ రెడ్డికి అండగా ఉండి ప్రతి కార్యకర్త అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నట్లు పేర్కొ న్నారు. పరకాల పట్టణంలో ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాన్ని చూపించిన వ్యక్తిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల ప్రజలు ఎన్నింటికి మరు వరని అన్నా రు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, నడికుడ మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్,సంగం,గీసుకొండ,15,16,17,డివిజన్ అధ్యక్షుల తోపాటు సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరువానలో గృహప్రవేశంలో మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** ఓ వైపు జిల్లాలో జోరు వర్షం కురుస్తున్నటికిని అవేమీ లెక్క చేయకుండా మంత్రి జూపల్లి జైనథ్ మండలంలోని పిప్పరవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. అనంతరం లబ్దిదారులకు నూతన వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ నగేష్, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

## ప్రకటించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** కాల్ నాయక్ తండ, జోజిపేట నారాయణ తండా గ్రామాల కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ గురువారం ప్రకటించారు. కాల్ నాయక్ తండ గ్రామ అధ్యక్షులుగా అంగోతు గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లావుడియా స్వామి, ఉపాధ్యక్షులుగా లావుడియా బద్రు, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శ్రీను, కార్యదర్శిగా బానోతు వీరు, కోశాధికారిగా లావుడియా నరసింహ, యూత్ ప్రెసిడెంట్ గా బాదావత్ నాగరాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోతు తరుణ్, యూత్ ఉపాధ్యక్షులుగా భూక్య రాజ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శిగా లావుడియా గణేష్, జోజిపేట నారాయణ తండా గ్రామ అధ్యక్షులుగా దాసరి దిలీప్, గౌరవ అధ్యక్షులుగా నాగోతు ఆరోగ్య స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లావుడియా చందు, ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్, లావుడియా హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా బానోతు రవి, కార్యదర్శిగా బానోతు శివ, సహాయ కార్యదర్శిగా అల్వాల రాజు, కోశాధికారిగా గుగులోత్ రమేష్, యూత్ ప్రెసిడెంట్ గా నాగోతు హరీష్, యూత్ ఉపాధ్యక్షుడిగా బానోతు గణేష్, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుగులోతు వీరమ్మలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, పురం మల్లయ్య, తిరుపతి, దేవరాజు, రాజేందర్, గణేష్, లక్ష్మణ్, రాములు, రవి, నరసింహ, బాలాజీ, కొమ్మాలు, రాజేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవలిసిన అవసరం లేదు

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** మహబూబాబాద్ శనిగపురం ,నెల్లికుదురు, శ్రీరామగిరి, మరిపెడ, నర్సింహులపేట , అమనగల్ తదితర రైతు వేదిక , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ల లో యూరియా పంపిణీ పక్రియని పర్యవేక్షించి రైతులతో నేరుగా మాట్లాడి, వారు పండించిన పంటలు, వారికి అందిన యూరియా పరిమాణం, ఇంకా ఎంత అవసరమో అడిగి తెలుసుకున్నారు, రైతులు కూడా తమకు తగినంత యూరియా అందుతుంది అని హర్షం వ్యక్తం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా సజావుగా జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అంతా మీ కోసమే పనిచేస్తుందనీ, ఎలాంటి ఇబ్బంది రాకూడదనేక్లస్టర్ వైజ్ విధానాన్ని అమలులోకి తెచ్చామని, రైతులు ఎక్కడికి పడితే అక్కడికి పరుగులు పెట్టాల్సిన అవసరంలేదు, మీ పట్ట భూమి వున్న పరిధిలో ఉన్న రైతువేదికల వద్ద మీకు యూరియా ఇస్తారు అని తెలిపారు.

## మద్యం మత్తులో మే నత్తను హత్య చేసిన మే నల్లుడు



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 11 (జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వి ఆర్ కె పురం గ్రామంలో మేనత్తను గొడ్డలితో మేనల్లుడు హత్య చేసిన ఘటన మండలంలో కలకలం రేపింది. కొండ గొర్ల ఎల్లమ్మ తండ్రి నరసయ్య( లేటు ), వయసు 65 సంవత్సరాలు, వృత్తి కూలి, గ్రామం వి ఆర్ కె పురం, వెంకటాపురం మండలం, కొండ గొర్ల ఎల్లమ్మ అనే మహిళను తన మేనల్లుడైన కొండ గొర్ల విజయ్, వయస్సు : 29 సంవత్సరాలు, గ్రామం వి ఆర్ కె పురం, అనే వ్యక్తి మద్యానికి బానిసై, మద్యం తాగడానికి డబ్బులు కోసం ఆమె దగ్గర ఉన్న బంగారం కావాలని పరిమారులు అడిగాడు. తన మేనత్త డబ్బులు ఇవ్వకపోవడంతో మద్యం మత్తులో గొడ్డలితో నరకడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తన చెల్లి అయిన బాడిసదుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐకే తిరుపతిరావు తెలిపారు.

# కార్మికులకు సమస్యల పరిష్కారం కోసం కృషి




**శ్రీరాంపూంసెప్టెంబర్ 1Ī(జనంసాక్షి):** గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచిన తర్వాత నుంచి కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సింగరేణిలో జరగని స్ట్రక్చర్ సమావేశాలను ఏఐటియుసి గెలిచిన తర్వాత స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని అందులో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని వాటికి సంబంధించిన సర్క్యులర్లు కూడా జారీ చేయడం జరిగిందన్నారు.సొంత ఇంటి పథకం అమలు కొరకై స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, కోల్ ఇండియాలో మాదిరిగా కార్మికులకు చెల్లిస్తున్న పెర్క్స్ పై ఐటిని సింగరేణి యాజమాన్యమే చెల్లించేలా స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని త్వరలో అది అమలయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. సి.బి.ఎస్.ఇ సిలబస్తో కూడిన పాఠశాల గోదావరిఖని లో ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే సంవత్సరం నాటికి ఎస్టీపిపి లో గల భవనంలో స్కూల్ ఏర్పాటుకు సి.బి.ఎస్.ఇ అధికారులు ఆమోదం తెలిపారు అన్నారు.కార్పొరేట్ ఆసుపత్రిని హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యమే ఏర్పాటు చేసేలా,మెరిట్ స్కాలర్షిప్ పదివేల నుంచి పదహారు వేల రూపాయలకు పెంపొందించి ఎనిమిది వేల ర్యాంక్ వరకు వచ్చిన వారికి కూడా అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించామని, డిస్మిస్ అయిన జేఎంటీ లను తిరిగి తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించి అమలు చేయడం కూడా జరిగిందని,గైర్హాజర్ తో డిస్మిస్డ్ అయిన కార్మికులను ఐదు సంవత్సరాలలో ఏదేని ఒక సంవత్సరం వంద మాస్టర్ లు ఉంటే తిరిగి తీసుకునేందుకు యాజమాన్యం అంగీకరించిందని,మారు పేర్లపై ప్రభుత్వం న్యాయ సలహా కోసం అడ్వొకేట్ జనరల్ని సంప్రదించిందని యాజమాన్యం తెలిపిందని పేర్కొన్నారు.నేడు జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో ఆర్థిక సంవత్సర వాస్తవ లాభాలను ప్రకటించాలని,కార్పొరేట్ మెడికల్ బోర్డు కొనసాగించాలని,ఆధునిక యూనిఫామ్,మెటీరియల్ కార్మికులకు అందించాలని లేదా కోల్ ఇండియా మాదిరిగా పన్నెండు వేల రూపాయలు కార్మికులకు చెల్లించాలని,భార్యభర్తలు ఇద్దరు సంస్థలో పని చేస్తున్న వారి వారసులకు కూడా కారుణ్యనియామక ఉద్యోగాలు కల్పించాలని, ఫాటల్ ఆక్సిడెంట్లో మరణించిన ఉద్యోగుల వారసులకు గ్రేడ్ 3 ఉద్యోగాలు ఇవ్వాలని,కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనులు కల్పించాలని పలు డిమాండ్లతో స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వైవీ రావు,రాంచందర్,ప్రకాష్,బాజీ సైదా,కొట్టె కిషన్ రావు,మల్లికార్జున్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**పరకాల, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం పరకాల రూరల్ మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన జంగిలి లక్ష్మణరావు, వెంకట రాజేశ్వరరావు లు ఇటీవల మరణించాగా నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, మండల కోశాధికారి ఏదునూరు లింగయ్య,గ్రామ మాజీ సర్పంచులు జంగిలి ప్రకాష్ రావు, జంగిలి దేవేందర్ రావు,భూత్ అధ్యక్షులు అంబరగొండ శీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన జిల్లా ఉద్యోగులు





**భూపాలపల్లి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో సెలెక్ట్ అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యోగులుప్రతి సంవత్సరం జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించే క్రీడా పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఉద్యోగు లు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు తెలిపారు. ఖో ఖో క్రీడా లో సి హెచ్ ఆనంద్, ఫిజికల్ డైరెక్టర్ టేకుమాట్ల, కబడ్డీ క్రీడకు గాన సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ తాడిచర్ల, వాలీబాల్ క్రీడకు గాని కే జ్యోతి ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్, మహాముత్తారం, కే మమత ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్, పెద్దాపూర్, పాపికొండలు జి విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్, జి పూర్ణిమ ,ఫిజికల్ డైరెక్టర్, జడ్.పి.హెచ్ .ఎస్, మహాదేవపూర్ గర్ల్స్, కే మమత ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ పెద్దాపూర్, అథ్లెటిక్స్ క్రీడకి గాను సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్, హెచ్ రమేష్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అజామ్ నగర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, చెస్ క్రీడకి గాను బీ.కొమలత, ఎస్ జి టి, ఎం పి పి ఎస్ కేశవాపూర్, స్పందన ,ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ ఎల్కేశ్వరం. జాతీయస్థాయి క్రీడల కు ఎంపికైన ఉద్యోగులకు క్రీడా శాఖ తరుపున అభినందనలు, జాతీ య స్థాయిలో జిల్లా కిక్రీడాలలోమంచి ఎరుతేవాలి అని ఆకాక్షించారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి: సీపీఐ



**బోథ్, సెప్టెంబర్ 11(జనంసాక్షి)** బోథ్ నియో జకవర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజన్,ఫైర్ స్టేషన్,డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గురు వారం బోథ్ పర్యటనలో ఉన్న మంత్రి జూ పల్లి కృష్ణారావు ను కలిసి వినతి పత్రం అందజేశారు..ఇందులో గోవర్ధన్,నరేష్,కార్తీక్, మున్సిఫ్ తదితరులు ఉన్నారు..

# నిర్లక్ష్యం నీడలో అంగన్వాడి కేంద్రాలు

## బోర్డు కూడా కనిపించే విధంగా ఏర్పాటు చేయనీ పరిస్థితి



**భూపాలపల్లి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టికారాన్ని అందించే ఉద్దేశంతో చిన్నపిల్లలకు , గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభు త్వాలు వారికి అందిస్తున్నాయి . అందిస్తున్న సమయంలో నిర్లక్ష్యానికి గురిచేస్తున్నా నిర్వాహ కులు భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ అంగన్ వాడి కేంద్రం లో రిజిస్టర్ ఫుల్ పిల్లలు నీల్ అనే విధంగా అక్కడి పరిస్థితి ఉంది. వివరాల్లోకి వెళ్తే అంగన్వాడీ కేంద్రంలో రోజు వచ్చే పిల్లలు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు 15 మందిగా రిజిస్టర్లో పేర్లు నమోదు కాగా కేవలం ఇద్దరు పిల్లలు మాత్రమే హాజరయ్యారు. ఈ హాజరు పట్టికలో గురువారం 11 తారీకు కాగా దానిలో 9 తారీకు వరకే మాత్రమే హాజరు నమోదు చేశారు. పిల్లలకు అందించవలసిన పౌష్టిక ఆహారమైన పప్పు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. అంగన్వాడి కేంద్రంలో దాదాపుగా 55 పిల్లలు వచ్చి పౌష్టిక ఆహారాన్ని తీసుకెళ్తుంటారు అదేవిధంగా పదిమంది గర్భిణీ స్త్రీలు 4 మంది బాలింతలు నమోదయి ఉన్నారు వీరందరికీ ఏ మేరకు పౌష్టికాహారాలు అందిస్తున్నారు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కనీసం బోర్డు కూడా బయటకు కనిపించే విధంగా బోర్డు కూడా ఏర్పాటు చేయలేని అధ్వానంగా పరిస్థితిలో బోర్డు పడేసి ఉంది. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు పదార్థాలు అందజేస్తూ ఇక్కడ ఉన్న సమస్యలుతీర్చాలని కోరుచున్నారు.

# అక్రమ లే అవుట్ లపై మున్సిపల్ కమిషనర్ ఫోకస్

## అక్రమ లే ఔట్ ప్రమోటర్ లపై చర్యలు తప్పవు

## ములుగు మునిసిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 11(జనంసాక్షి).**జిల్లా కేంద్రంలో అక్రమ లే ఔట్ లో పై మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.ఈ మేరకు ఆయన కొనుగోలు దారులను హెచ్చరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ములుగు పురపాలక పరిధిలో అనధికారికంగా లే అవుట్లు వేసి ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్న ఘటనలు పురపాలక సంస్థ దృష్టికి వచ్చాయని అన్నారు. ఈ విధమైన లే అవుట్లు పూర్తిగా అక్రమమైనవని ఎవరు కూడా కొనుగోలు చేయవద్దని తెలిపారు.ఇలాంటి అనధికారిక లే అవుట్ లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవన అనుమతులు, నీరు, డ్రైనేజీ, విద్యుత్ మరియు ఇతర మున్సిపల్ సేవలు ఇవ్వబడవు.ప్రజలు మోసపోవకుండా ఉండేందుకు, ఎవరైనా ప్లాటు కొనుగోలు చేయడానికి ముందు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో ఆ లే అవుట్‌కు అప్రూవల్ ఉన్నదో లేదో ధృవీకరించుకోవాలి.అక్రమ లే అవుట్లను ప్రమోట్ చేస్తున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ విషయమై ప్రజలు జాగ్రత్తగా ఉండి మున్సిపల్ శాఖ కు సహకరించవలసిందిగా తెలిపారు.

# పిడుగుపాటుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## పర్యవేక్షించిన డిఈ రాంబాబు,స్పందించిన సిబ్బంది

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 11 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ మండలంలో గురువారం రాత్రి కురిసి న వర్షానికి,పిడుగు పాటుతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. 132/33కెవి ఘనపూర్ విద్యుత్ ఉప కేంద్రం నుండి సరఫరా అయ్యే 33కెవి మల్కాపూర్ విద్యుత్ లైన్లోని స్తంభంపై పిడుగు పడి లైన్ ఇన్సులేటర్ తునాతునకలై మల్కాపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోనిగ్రామాల్లో అంధకారం ఏర్పడడం తో డిఈ వై రాంబాబు వెంటనే స్పందించి లైన్లలో పర్య వేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘనపూర్ మున్సిపల్ పరిధిలో కూడా అంతరాయం ఏర్పడింది. టౌన్ లైన్ బ్రేక్డౌన్ కావడంతో విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించి వర్షంలో సైతం సరఫరాను పునరుద్ధరించేందుకు ఇబ్బందిపడి మరీ సరఫరాను ఇచ్చారు. ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ వాతావరణ కేంద్రం సూచనలతో భారీ వర్షాలు ఉన్నందున విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సంబంధిత ఏఈలు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు లైన్లు పర్యవే క్షిస్తూ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి రణధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్,రాజవరం ఏఈలు పి శంకర్, జి.లక్ష్మీ నారాయణతో పాటు లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, లైన్ మెన్ లు రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులపై దాడి హేయమైన చర్య




**నస్పూర్ (జనంసాక్షి):** పట్టణంలోని సిసిసి కార్నర్ లో మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు చింపుతూ ఉంటే బిఆర్ఎస్ నాయకుడు కాటం రాజు వీడియో తీస్తు ఉండగా దాడికి దిగిన కాంగ్రెస్ నాయకుడు మధు అతని అనుచరులపై పిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కాటం రాజు ని పోలీస్ స్టేషన్ బయట కాపుకాచుకొని ఉన్న కాంగ్రెస్ నాయకులు కొట్టడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివాకర్ రావు ఎంఎల్ఏ గా ఉన్న కాలంలో మంచిర్యాల జిల్లా ప్రశాంతగా ఉందని,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ జిల్లాలో తనకు ఎదురుచెప్పిన వాళ్ళపై,సొంత పార్టీ వారు అయిన కూడా వదలకుండా తన అనుచరులతో దాడులు చేపిస్తూ జిల్లా లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.పిర్యాదు చేయడానికి వెళ్లిన దళితుడైన కాటం రాజును కులం పేరుతో దూషిస్తూ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ గేట్ బయట దాడి చేస్తూ ఉంటే పోలీసులు అడ్డుకోకపోగా తమ బిఆర్ఎస్ నాయకులపైనే ముందుగా అట్రాసిటీ కేసులు పెట్టడం చూస్తుంటే జిల్లాలోని పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారినవి అని దుయ్యబట్టారు. పోలీసుల తీరుపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని,బిఆర్ఎస్ నాయకులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మెరుగు పవన్ కుమార్,వంగ తిరుపతి,రాంచందర్ గౌడ్,పానుగంటీ సత్తయ్య,సంపత్,హమద్,పొగాకురమేష్ పాల్గొన్నారు.

# ఒకనెల బిల్లు బకాయి ఉన్నా వసూళు చేయండి

## విద్యుత్ డిఈ వై రాంబాబు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 11 ( జనం సాక్షి ) :** ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా వసూలు చేయాలని టిజిఎన్పిడిసిఎల్ ఘనపూర్ స్టేషన్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు అన్నారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో గురువారంసాయంత్రం ఘనపూర్ టౌన్ సెక్షన్ విద్యుత్ సిబ్బందితో డిఈ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎన్పిడిసిఎల్ ఘనపూర్ స్టేషన్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు మాట్లా డుతూ ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా వసూలు చేయాలని అన్నారు .ఒక ఘనపూర్ టౌన్ సెక్షన్ పరిధి లోనే ఇప్పటి వరకూ మొత్తం 3 కోట్ల 20లక్షలు బకాయి లు రావాల్సి ఉందని, అందుకు ఈ నెల బకాయిల వసూళ్లు 81లక్షల రూపాయలు లక్ష్యం నిర్దేశించామని అన్నారు.పది రోజుల్లో 8లక్షలుమాత్రమే వసూలయ్యాయని, ఈ నెలలో నిర్దేశిత లక్ష్యం చేరాలంటే ఇంకా 73 లక్షలు విద్యుత్ బకాయిలు వసూలు చేయాల్సి ఉన్నం దున ముందు ముందు దసరా ఉత్సవాలు ఉన్నందున సిబ్బంది ఇప్పటినుండే యుద్ధప్రాతి పదికన బకాయిల వసూళ్లను మొదలు పెట్టాలన్నారు. ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా కూడా వసూలు చేయాలని చెప్పారు. సిబ్బంది ఈనెల లక్ష్యం చేరకుంటే మాత్రం ఎలాంటి ఉపేక్ష ఉండదని తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ బిల్లులు బకాయిలేకుండా సకాలంలో చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాలు పడుతు న్నందున వినియోగ దారులు విద్యుత్ సరఫరా పట్ల భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎక్కడ ఎలాంటి విద్యుత్ సరఫరాలో సమస్య ఉన్నా సంభందిత సిబ్బం దికి సమాచారం అందిం చాలన్నారు. స్టేషన్ ఘనపూర్ పరిధిలో ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి పనులుచేసి సరఫరాలో ఇబ్బందులు తొలగించి నిరంతరాయ సరఫరా ఇవ్వడం జరుగుతుందని,ఇంకాఎక్కడ ఎలాం టి అవసరంఉన్నా సంబంధిత సిబ్బంది ఏఈల ద్వారా తమ దృష్టికితెచ్చి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిం చుకోవాలని చెప్పారు.ఈసందర్భంగా గణేష్ నవరాత్రు లు ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతంగా కార్యక్రమాలను పూర్తిచేసిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ టౌన్ ఏఈ పగిడిముంతల శంకర్, ఏఏఓ రమేష్,సబ్ ఇంజనీర్ బొల్లు హరిత,ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లాకావత్ రామాచారి, లైన్ ఇన్స్పెక్టర్ ఒడ్డేపల్లి యాదగిరి, లైన్మెన్ లు వాసం శ్రీధర్, యుగేందర్,సురేందర్ రెడ్డి,సదన్,అన్వర్ పాషా, నాగరాజు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్తదానం

## అటవీ అమరవీరులకు ఘన నివాళులు



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 11(జనంసాక్షి).**అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం డివిజన్ అటవీ ఉద్యోగులు ఎఫ్డీఓ రమేష్ ఆధ్వర్యంలో గురువారం అమరవీరులకు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుంచి ఏటూరు నాగారం బస్టాండ్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం 31 మంది అధికారులు, ఉద్యోగులు అటవీశాఖ కార్యాలయంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం, దూలాపురం అటవీ రేంజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు

## ట్రాక్టర్లు పట్టివేత ఎస్ఐ సుధాకర్

**టేకుమట్ల సెప్టెంబర్ 11 జనంసాక్షి**జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి వాగు నుండి రాత్రి ఒంటిగంట సమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకలోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను అటువైపు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది అట్టి వాహనాలను వెంబడించి పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ సుధాకర్ తెలిపారు పట్టుబడిన రెండు ట్రాక్టర్లు ట్రాక్టర్ యజమానులైన గజ్జి కుమార్, బండి రఘు అను వారిపై కేసు నమోదు చేయడమైనది అదే విధంగా సాయంత్రం నుండి వావిలాలకు పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న మహేందర్ సురేందర్ రెడ్డి అను వ్యక్తుల ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది సమయపాలన పాటించాలనిఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే లబ్ధిదారులకు సరఫరా చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు అని కేసు చేసి కోర్టులో ఫైల్ చేయడం జరుగుతుంది అని టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఐసి కార్పొరేషన్‌కు ఏజెంట్లే పట్టుకొమ్మలు

- జీఎస్టీ రద్దుతో పాలసీదారులకు శుభ పరిణామం
- మహబూబాబాద్ లో ఘనంగా ఎల్ఐసిఏఓఐ 7 మహాసభ, నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ప్రపంచంలోనే నెంబర్ వన్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసికి ఏజెంట్ల వ్యవస్థ ఎల్ఐసిఏఓఐ ప్రామాణికం అని ఎల్ఐసిని కాపాడింది ఏజెంట్ల అని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్ కొత్తపల్లి రాంనర్సయ్య వరంగల్ డివిజన్ ప్రెసిడెంట్ తాళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో మహబూబాబాద్ బ్రాంచ్ 7 వ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తన్నీరు కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ తాళ్లూరి శ్రీనివాసరావు డివిజన్ కార్యదర్శి కమఠం స్వామి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూ భారతీయ జీవిత భీమా సంస్థ ను కాపాడుకునేందుకు ఎల్.ఐ.సి. ఎజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని ఎల్.ఐ.సి. లో పని చేసే ప్రతి ఎజెంట్ కు కనీసం రూ.50 లక్షల భీమా కల్పించాలని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. గతంలో కూడా ఎఓఐ పోరాటం చేయడం వల్లనే ఏజెంట్ల కు 15 లక్షల వరకు భీమా సౌకర్యాన్ని సంస్థ కల్పించడం జరిగిందన్నారు. భీమా సుగం రద్దు కొరకు కూడా గతంలో ఏఓఐ ఆధ్వర్యంలో ఐఆర్ డిఎ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం వల్లనే భీమా సుగం ను ఐ. ఆర్ డి.ఎ. రద్దు చేయడం జరిగిందని వివరించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ భాను వికాసాధికారులు ఉపేంద్ర నర్సింహారావు , నర్సింహా ,శంకర్ , లు పాల్గొని రాబోయే రోజులో ఎల్ఐసిలో జరుగుతున్న మార్పులు ఏజెంట్ల కు సంబంధించిన సాంకేతిక అభివృద్ధిని వివరించారు భోజన అనంతరం నూతన కమిటీని వివరించారు . మహబూబాబాద్ బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీలో మీగడ లింగయ్య అధ్యక్షుడిగా బానోతు సేవియా ప్రధాన కార్యదర్శిగా కోశాధికారిగా తీగల రాజేందర్ కోశాధికారి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ కు అవకాశం ఇచ్చిన యూనియన్ నాయకులకు నూతన కమిటీ కృతతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఎస్సి ఎస్టీ జనరల్ సెక్రటరీ ఆనంద్, శంకర్, ఏఐఈ ఏ నాయకులు మల్లేశం మోహన్ రెడ్డి యాకుబ్ అలీ బ్రాంచ్ ఏజెంట్ నాయకులు కె.ఆంజనేయులు,జె.యాకయ్య,జీ. శ్రీనివాస్, . సత్యం ,కోరుకొండ .లక్ష్మి నారాయణ, మల్లయ్య, పాషా, ప్రసాద్ పాల్గొన్నారు.


# సేవా తరుణి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానంలి



**తొర్రూరు , సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, సేవా తరుణి క్లబ్ నుంచి మల్టిపుల్ లో అవార్డు పొందిన పి జెడ్ సి లయన్ రేవూరి శ్రీదేవి, డిస్టిక్ గ్యాట్ లీడర్ లయన్ తుమ్మేటి వెంకట్ రెడ్డి, తొర్రూర్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ చిదిరాల నవీన్, డిస్టిక్ 320 నుండి నేషనల్ శ్రీ శక్తి ఉమెన్ ఎంపవర్మెంట్ కు సెలెక్ట్ అయిన లయన్ డాక్టర్ వేలూరు శారద, డాక్టర్ ఎస్. నాగవాణి,రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సేవా తరుణ్ సభ్యులు లయన్ అరుణ, లయన్ సబిత, లయన్ అనుపమ రెడ్డి లను సన్మాన పత్రం,షీల్డ్ అందజేసి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. సేవా తరుణి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మహంకాళి బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, లయన్ వెంకట్ రెడ్డి, లయన్ శారద, లయన్ నాగమణి, లయన్ రేవూరి వెంకన్న, లయన్ డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ దామెర సతీష్, లయన్ నవీన్, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ రేణుక రెడ్డి, సేవా తరుణి బృందం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** రాయపర్తి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన రైతు మునావత్ మాంజ్య నాయక్,ఊకల్ గ్రామానికి చెందిన రైతు బొల్లెబోయిన ఐలయ్యకు యూరియా బస్తాల కొరకు జరిగిన తోపులాటలో ఒకరికి వెన్నుపూసకు గాయం అవ్వగా,ఇంకొక్కరికి కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారిని పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్,మండల పార్టీ ముఖ్య నాయకులు కృష్ణమూర్తి,మునవత్ వెంకన్న ,బొడ్డు రంగయ్య,సంకినేని ఎల్లస్వామి,చందు రామ్,ఉపేందర్ రెడ్డి,సదా శ్రీనివాస్,గౌని అఖిల్ స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# చందారం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**లకెట్టిపేట, సెప్టెంబరు 11 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మండలం లోని చందారం గ్రామంలో గురువారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో 110 మందికి స్క్రీనింగ్ చేశామని అందులోనుండి 40 మందిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే మరియు మరో 30 మందికి తెమడ పరీక్షలు అలాగే 40 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ సురేష్ ,వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ మార్త , ఎంఎల్ హెచ్ పి సుమలత , పంచాయితీ సెక్రేటరి శ్రీలత ,హెల్త్ అసిస్టెంట్లు వేణు , గఫూర్, ఏఎన్ఎం మంకుబాయి, పాల్గొన్నారు

# ఎంజెపి పెద్దాపూర్ పాఠశాలను అకస్మాత్తుగా తనకి చేసిన ఎంపీడీవో



**ఆత్మకూరు, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** గురువారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బియ్యం గది,వంటసామాగ్రి గది,వంట గది,కూరగాయలను భోజన శాల ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి రికార్డుల పరిశీలన చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సలహాలు,సూచనలు చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత ఎస్ఐ సుధాకర్

**టేకుమట్ల సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి వాగు నుండి రాత్రి ఒంటిగంట సమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకలోడుతో వెళుతున్న ఇసుక ట్రాక్టర్లను అటువైపు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది అట్టి వాహనాలను వెంబడించి పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ సుధాకర్ తెలిపారు పట్టుబడిన రెండు ట్రాక్టర్లు ట్రాక్టర్ యజమానులైన గజ్జి కుమార్, బండి రఘు అను వారిపై కేసు నమోదు చేయడమైనది అదే విధంగా సాయంత్రం నుండి వావిలాలకు పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న మహేందర్ సురేందర్ రెడ్డి అను వ్యక్తుల ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది సమయపాలన పాటించాలని ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే లబ్ధిదారులకు సరఫరా చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు అని కేసు చేసి కోర్టులో ఫైల్ చేయడం జరుగుతుంది అని టేకుమట్ల టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టీ.సి.విజిలెన్స్ ఖానాపూర్ లో ఆకస్మిక తనిఖీ

ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 11(జనంసాక్షి): ఖానాపూర్ బస్టాండ్‌లో గురువారం ఆర్టీసీ విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా టికెట్ విక్రయం, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, డ్రైవర్–కండక్టర్ విధుల నిర్వహణను పరిశీలించారు. విజిలెన్స్ అధికారులు బస్సుల్లో ఆచి టికెట్లు, ప్రయాణికుల సమస్యలు, రికార్డులు, వాహనాల పరిస్థితి, పారిశుద్ధ్యం, బస్సుల రాకపోకలపై సిబ్బందికి సూచనలు అందించారు. అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రతి బస్టాండ్‌లో యాదృచ్ఛికంగా తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఎస్‌టి ఓ కార్యాలయం తనిఖీ

**ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కోశాధికారి సరోజ గురువారం ఖానాపూర్ ఉప కోశాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రిజిస్టర్ లను తనిఖీ చేసి ఉద్యోగుల వివరాలు, పెన్షనర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను కార్యాలయ సిబ్బంది సత్కరించారు కార్యక్రమంలో ఎస్ టి ఓ చంద్రశేఖర్, సిబ్బంది ఎర్ర రవీందర్, సాయన్న ,రంజిత్ ,పవన్ తదితరులున్నారు.

